# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 346 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 3-2-2025 | వెల : రూ. 5.00




## ఒక్క మురికివాడను కూల్చం..

- ఢిల్లీ ప్రచారంలో మోడీ హామీ
- కాంగ్రెస్, ఆప్ అవినీతిలో రెండూ ఒకటే
- ప్రజాప్రయోజనాలకే తాము పెద్దపీట వేస్తాం

న్యూఢిల్లీ

ఢిల్లీలో అధికారంలోకి వస్తే ఇక్కడ ఒక్క మురికివాడను కూడా కూల్చమని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు. తాము ప్రచారం కోసం ప్రకటనలు చేయమని, చేసిన వాగ్దానాలను నిలబెట్టుకునేందుకు బడ్జెట్‌లో -మిగతా 2 లో

## చారిత్రక సర్వే...

# తేలిన లెక్క..!

### తెలంగాణలో బీసీ జనాభా 46.25 శాతం.




- 4న క్యాబినెట్ ముందుకు
- అదేరోజు అసెంబ్లీకి సమర్పణ
- వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష
- కులగణన నివేదికపై ప్రత్యేక చర్చ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

రాష్ట్రంలో బీసీలే అధికం



హైదరాబాద్‌నీలగిరి ఎక్స్ ప్రెస్)

రాష్ట్రంలో కులగణన లెక్క తేలింది. ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా రాష్ట్రంలో కులగణన అంశంపై రూపొందించిన నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేశారు. మంత్రివర్గ ఉప సంఘం సమావేశమై నివేదికపై చర్చించిన అనంతరం మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. వెనుకబడిన తరగతులకు న్యాయం -మిగతా 2 లో



## రాందేవ్ బాబాకు కేరళ కోర్టు షాక్

- నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ
- పతంజలి ఎండి బాలకృష్ణకు కూడా..

న్యూఢిల్లీ

పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకులు, యోగా గురువు రాందేవ్ బాబాకు కేరళలోని జిల్లా కోర్టు షాకిచ్చింది. బాబాతో పాటు, ఆ సంస్థ ఎండి ఆచార్య బాలకృష్ణలకు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. పతంజలికి చెందిన దివ్య ఫార్మసీ వైద్యవిధానాలపై -మిగతా 2 లో

# కేంద్రంపై యుద్ధమే



- కిషన్‌రెడ్డి, సంజయ్ పదవులకు రాజీనామా చేయాలి
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై బీజేపీ వివక్ష
- బడ్జెట్‌ను అడ్డం పెట్టుకుని రాష్ట్రాల సమగ్రతను దెబ్బతీస్తోంది
- పార్టీలకతీతంగా కలిసి రండి
- నేడు దిష్టిబొమ్మల దగ్ధానికి పిలుపు
- కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా ధర్నాలో మహేష్‌కుమార్‌గౌడ్ ఆగ్రహం

హైదరాబాద్‌నీలగిరి ఎక్స్ ప్రెస్)

కేంద్రంలోని బీజేపీ సర్కారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీజేపీపై యుద్ధం ప్రకటించారు. రాష్ట్రానికి ఒక పైసా తీసుకురాని కేంద్ర మంత్రులు జి కిషన్‌రెడ్డి, బండి సంజరుకుమార్ తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌ను అడ్డం పెట్టుకుని రాష్ట్రాల సమగ్రతను దెబ్బతీసి, ఆధిపత్యం చెలాయించాలనే కుట్రను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, ప్రతిపక్ష పాలిత -మిగతా 2 లో



## బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి

- చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు
- బీసీ బంధు కింద రూ.20 లక్షలివ్వాలి : ఎంపీ ఆర్. కృష్ణయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- తమిళనాడులో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేయడం లేదు
- తమిళనాడు రాజ్యసభ సభ్యులు విల్సన్

వరంగల్

చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు -మిగతా 2 లో



## రేపు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

- బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై ఒక్క రోజు చర్చ
- 15 నుంచి బడ్జెట్ సమావేశాలు?
- 17న రాష్ట్ర బడ్జెట్‌కు అవకాశం
- ఒకట్రెండు రోజులు అటు ఇటుగాపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్?

హైదరాబాద్,

మంగళవారం శాసనసభ, శాసనమండలి సమావేశం కానున్నాయి. సమావేశాలు మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతాయని అసెంబ్లీ కార్యదర్శి వీ నర్సింహాచార్యులు ఆదివారం తెలిపారు. ఈ మేరకు అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్ ధ్రువీకరించారని -మిగతా 2 లో




## నేటి నుంచి ఎమ్మెల్సీ నామినేషన్లు


- వరంగల్-ఖమ్మం-నల్లగొండ నియోజకవర్గ ఎన్నికల ప్రక్రియ షురూ
- 10 వరకు నల్లగొండలో నామినేషన్ల స్వీకరణ.. 27న ఎన్నికలు
- 12 జిల్లాల్లో 24,905 మంది ఉపాధ్యాయ ఓటర్లు

నల్లగొండ,

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. వచ్చే నెల 29తో ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీ కాలం పూర్తి కానున్న -మిగతా 2 లో

## చైనా, కెనడా, మెక్సికోలపై అదనపు టారిఫ్‌లు !

-ఉత్తర్వులపై ట్రంప్ సంతకాలు
- తలెత్తిన వాణిజ్య యుద్ధం ?



వాషింగ్టన్ నీలగిరి ఎక్స్ ప్రెస్)

అమెరికాకే తమ ప్రాధాన్యత, అమెరికన్ల ప్రయోజనాలే ముఖ్యమంటూ ఎన్నికల ప్రచార సమయం నుండి చెప్పుకుంటూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారంలోకి వచ్చిన రోజుల వ్యవధిలోనే వరుసగా తాననుకున్న చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే మెక్సికో, కెనడా, చైనాల నుండి వచ్చే దిగుమతులపై అదనపు టారిఫ్‌లు విధించారు. ఈ మేరకు శనివారం ఆయన ఉత్తర్వులపై సంతకాలు చేశారు. ఈ టారిఫ్‌లు మంగళవారం నుండి -మిగతా 2 లో

## 15లోగా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

- కాంగ్రెస్ నాయకులు అప్రమత్తంగా ఉండాలి
- ఖమ్మం పర్యటనలో పొంగులేటి



ఖమ్మం,

త్వరలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఖమ్మం జిల్లా వైరా మండలంలోని విప్పలమడకలో -మిగతా 2 లో

# చారిత్రక సర్వే... తేలిన లెక్క..!

(మొదటి తరువాయి)

చేయాలనేదే తమ ఆకాంక్ష అని చెప్పారు. రాహుల్‌గాంధీ కోరిక మేరకు రాష్ట్రంలో సామాజక, కులగణన సర్వే చేపట్టామని వివరించారు. మన దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి జనగణన జరుగుతున్నదన్నారు. అసలైన పేదలను గుర్తించేందుకు వీలుపడే కులగణన మాత్రం ఇంతవరకు జరగలేదని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానించిందని చెప్పారు. బలహీనవర్గాల అభ్యున్నతికి అవసరమైన వివరాల సేకరణ కోసం కులగణన చేపట్టామని అన్నారు. సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారని చెప్పారు. రాష్ట్రంలోని 96.9 శాతం మంది అంటే 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొని తమ వివరాలను తెలియజేశారని మంత్రి తెలిపారు. 3.1 శాతం మంది అంటే 16 లక్షల మంది వివిధ కారణాల వల్ల తమ వివరాలను చెప్పలేదని వివరించారు. రాష్ట్ర మొత్తం జనాభా 3.70 కోట్లని చెప్పారు. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి తదితర అంశాలపై సమగ్ర అధ్యయనం జరిగిందనీ, సర్వేను అడ్డుకోవాలని కొందరు ప్రయత్నించినా అధికారులు విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఈ నెల 4న కులగణన నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ముందు పెడతామనీ, అందులో చర్చించిన అనంతరం అదేరోజు అసెంబ్లీలో ప్రవేశపెడతామని చెప్పారు. సమాజంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తోందని గుర్తు చేశారు. మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంపై యుద్ధమే

(మొదటి తరువాయి)

రాష్ట్రాలపై బీజేపీ వివక్ష చూపిస్తున్నదని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా భారీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా తెలంగాణపై కేంద్రం వైఖరికి నిరసనగా ఆందోళన నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి రాజకీయాలను పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర నిధులిచ్చే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తామన్నారు. కేంద్ర మంత్రులకు రాష్ట్రాభివృద్ధి పట్టదా? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కోసం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఒంటరి పోరాటం చేస్తారని చెప్పారు. తెలుగింటి కోడలు నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ సమగ్రాభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకే కేటాయించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణతోసహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై బీజేపీ చూపిస్తున్న వివక్ష, రాజకీయ కక్షకు బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు ఉంటే కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది గాడిద గుడ్డేనని ఎద్దేవా చేశారు. 'దేశమంటే మట్టి కాదోరు దేశమంటే మనుషులోరు' తెలుగు గేయం వినిపించి తెలుగువారి ఆకాంక్షలకు, తెలుగునేల అభివృద్ధికి మొండిచేయి చూపించారని విమర్శించారు. బడ్జెట్ కేటాయింపులు ఢిల్లీ, బీహార్ ఎన్నికల కోసమే అన్నట్టుగా ఉన్నాయన్నారు.

**రాజకీయ అవసరాల కోసమే బడ్జెటా?**

రాజకీయ అవసరాల కోసం బీజేపీ కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించుకుంటూ రాష్ట్రాలను విడదీస్తూ జాతి సమగ్రతను పక్కన పెట్టిందని మహేష్‌కుమార్ విమర్శించారు. బడ్జెట్‌లో దేశ సమ్మిళిత వృద్ధిని కేంద్రం కొంచెం కూడా పట్టించుకోలేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు తెలంగాణ పట్ల బీజేపీ కపట ప్రేమను చూపిస్తున్నాయన్నారు. అరకొర కేటాయింపులతో వికసిత్ భారత్ ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు. దేశ జీడీపీలో 5.1 శాతం వాటా ఉన్న తెలంగాణకు 2.10 శాతమే తిరిగి వస్తున్నదని గుర్తు చేశారు. తెలంగాణ నుంచి జీఎస్టీ, ఇతర పన్నుల రూపంలో సుమారు రూ.లక్ష వేల కోట్లు వసూలు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కనీసం రూ. 40 వేల కోట్లు తిరిగి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. బడ్జెట్‌లో విభజన చట్టం హామీలకు, మెట్రో రెండో దశకు ఇతర అభివృద్ధి పనులకు కేటాయింపులు శూన్యమన్నారు. సబ్‌కాసాత్, సబ్ కా వికాస్ అని గొప్పలకు పోయే బీజేపీకి దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలు, వారి సమస్యలు కనపడకపోవడం విడ్డూరమన్నారు. 2025-26 బడ్జెట్ కేటాయింపులు చూసి తెలంగాణ ప్రజలు బీజేపీని ఎప్పటికీ క్షమించబోరని చెప్పారు.

**కలిసికట్టుగా పోరాడుతాం**

తెలంగాణ అభ్యున్నతికి రాజకీయాలకతీతంగా ప్రతి తెలంగాణ పౌరుడు ఏకతాటిపైకి రావాల్సిన అవసరముందని మహేష్‌కుమార్ నొక్కి చెప్పారు. కేంద్రం కక్ష పూరిత వైఖరికి నిరసనగా బీఆర్ఎస్, తెలంగాణవాదులు ముందుకు రావాలని కోరారు. తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా గల్లీ నుంచి పట్టణం వరకు జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి, ఆర్థికమంత్రి, తెలంగాణ కేంద్ర మంత్రుల దిష్టి బొమ్మలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. ధర్నాలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీ గణేష్, ఈర్లపల్లి శంకర్, నాగరాజు, డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మెన్లు మెట్టు సాయికుమార్, మల్‌రెడ్డి రాంరెడ్డి, చల్ల నర్సింహారెడ్డి, రియాజ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతారావు, మీడియా కమిటీ చైర్మెన్ సామ రాంమోహన్‌రెడ్డి తదితరులున్నారు

# నేటి నుంచి ఎమ్మెల్సీ నామినేషన్లు

(మొదటి తరువాయి)

నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం గత నెల 29న షెడ్యూల్ విడుదల చేయగా, నేడు నోటిఫికేషన్ జారీ చేయనుంది. నల్లగొండ కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తూ ఈ నెల 10 వరకు ఉదయం 11 నుంచి మధ్యా హ్నం మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నా రు. ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలోని అభ్యర్థులు నల్లగొండలో నామినేషన్లు వేయనున్నారు. ఈ నెల 11న స్క్రూటినీ, 13న ఉపసంహరణ, అనంతరం 27న పోలింగ్ నిర్వహించి, మార్చి 3న ఫలితాలను లెక్కించనున్నారు. దీనికి సంబంధించి ఎన్నికల యంత్రాంగం జిల్లాలో 200 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, ఆయా పోలింగ్ కేంద్రాల్లో 24,905 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు ను వినియోగించుకోనున్నారు. నల్లగొండలోనే ఓట్ల లెక్కింపు.. నల్లగొండ ఆర్జాలబావిలోని గిడ్డంగుల సంస్థ గోదాము లో కౌంటింగ్‌కు ఏర్పా ట్లు చేస్తున్నారు. ఉ మ్మడి వరంగల్ %-% ఖమ్మం-నల్లగొండ జిల్లాల్లో మొత్తం 12 జిల్లాలుండగా నల్లగొండ కలెక్టర్ ఆర్వోగా, ఇతర జిల్లాల కలెక్టర్లు ఏఆర్వోలుగా వ్యవహరించనున్నారు. మొత్తం 24,905 మంది ఉపాధ్యాయులుండగా, నల్లగొండలో 4,48 3, సూర్యాపేటలో 2,637, యాదాద్రిలో 921, సిద్దిపేటలో 163, జనగామలో 921, హనుమకొండలో 5,098, వరంగల్‌లో 2,225, మహబూబాబాద్‌లో 1,618, భూపాలపల్లి లో 323, ములుగులో 612, భద్రాద్రిలో 1,949, ఖమ్మంలో 3,955 మంది ఉన్నారు.

# రేపు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

(మొదటి తరువాయి)

ఆయన పేర్కొన్నారు.ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేకంగా లేఖలు పంపినట్టు తెలిపారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ తదితర అంశాలపై నిర్వహించనున్న ఈ ప్రత్యేక సమావేశాలను ఒక్కరోజులోనే ముగించనున్నారు.

**7న రాష్ట్ర బడ్జెట్?**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను ఈ నెల 15 నుంచి నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. బడ్జెట్ సమావేశాల తొలిరోజున గవర్నర్ ప్రసంగం ఏర్పాటు చేయనున్నట్టు సమాచారం. అనంతరం 17న రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్టు తెలిసింది. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఒకట్రెండు రోజులపాటు సమావేశాలు నిర్వహించి, సభను వాయిదా వేస్తారని, పద్దులపై చర్చ, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ వంటివాటిని మార్చి రెండో వారంలో చేపడతారని తెలిసింది. బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత, ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించే మధ్యకాలంలోనే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తుందని చెప్తున్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా ఇదే నెలలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ నెల 15లోగా పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో బడ్జెట్‌కు ఒక రోజు ముందుగాని, వెనుక గాని పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నదని భావిస్తున్నారు.

## చైనా, కెనడా, మెక్సికోలపై అదనపు టారిఫ్‌లు !

(మొదటి తరువాయి)

అమల్లోకి రానున్నాయి. అమెరికన్లను రక్షించేందుకు ఈ టారిఫ్‌లు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఫెంటనిల్ అక్రమ తయారీ, ఎగుమతులపై మరిన్ని చర్యలు తీసుకోవాలని చైనాను కోరారు. అలాగే అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించే వారి సంఖ్యను కెనడా, మెక్సికోలు తగ్గించాలని ట్రంప్ పేర్కొన్నారు. చైనా నుండి వచ్చే దిగుమతులన్నింటిపై 10శాతం, అలాగే చైనా మెక్సికో, కెనడాల నుండి వచ్చే దిగుమతులపై 25శాతం సుంకాలు విధించడానికి గానూ ఆర్థిక అత్యవసర పరిస్థితిని ట్రంప్ ప్రకటించారు. కెనడా నుండి చమురు, ఖనిజ వాయువు, విద్యుత్‌లను దిగుమతి చేసుకుంటారు. వాటిపై పది శాతం చొప్పున పన్ను విధించనున్నారు. ఇతర దేశాలు తీసుకునే ప్రతీకార చర్యలకు వ్యతిరేకంగా అమెరికా వసూలు చేసే రేట్లను పెంచే యంత్రాంగం కూడా ట్రంప్ ఉత్తర్వుల్లో వుంది. దీంతో మరింత తీవ్రమైన ఆర్థిక అంతరాయం తలెత్తే పరిస్థితులపై ఆందోళనలు వ్యక్తమవుతున్నారు.

ఈ చర్యలతో సుదీర్ఘంగా మిత్రపక్షాలుగా వున్న దేశాలతో వాణిజ్య యుద్ధానికి పురి గొల్పినట్లైంది. అలాగే ఎన్నికల సమయంలో ట్రంప్ హామీ ఇచ్చిన మేరకు నిత్యావసరాల ధరలు, గ్యాసోలిన్, ఇళ్ల నిర్మాణం, ఆటోలు, ఇతర వస్తువుల ధరలు తగ్గుతాయని ప్రజలు ఆశపడ్డారు. కానీ ట్రంప్ తాజా చర్యలతో వారి ఆశలపై నీళు చల్లినట్లైంది. ఈ టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే ద్రవ్యోల్బణం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక వృద్ధికి అంతరాయం కలుగుతుందని, పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారే అవకాశముందని భయపడుతున్నారు. కాగా ఈ చర్యల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు జరిగే నష్టంపై యేలే లోని బడ్జెట్ ల్యాబ్ విశ్లేషణ జరిపింది. సగటు అమెరికన్ కుటుంబం ఈ పన్నుల వల్ల తన ఆదాయంలో 1170డాలర్ల మేరకు నష్టపోతుందని పేర్కొంది. వృద్ధిరేటు మందగిస్తుందని, ద్రవ్యోల్బణ పరిస్థితులు మరింత పెచ్చరిల్లుతాయని, ఇతర దేశాలు తీసుకునే ప్రతీకార చర్యలతో పరిస్థితి మరింత దిగజారు తుందని పేర్కొంది. డెమోక్రాట్లు కూడా తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ తీసుకున్న చర్యల ఫలితమే రాబోయే పరిస్థితులని హెచ్చరించారు.

# ఒక్క మురికివాడను కూల్చం..

(మొదటి తరువాయి)

వెసులుబాట్లు కల్పిస్తామని ఢిల్లీలోని ఆర్కే పురంలో ఆదివారంనాడు జరిగిన ర్యాలీలో మోడీ పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం ఢిల్లీలో అమలులో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలన్నింటికీ తాము కొనసాగిస్తామని ఢిల్లీ ప్రజలకు మోడీ భరోసా ఇచ్చారు. ప్రజాప్రయోజనాలకే తాము పెద్దపీట వేస్తామని, ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఏ పథకాన్ని కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపేసే ప్రసక్తి ఉండదని చెప్పారు. పూర్వాంచల్, బిహారీ కమ్యూనిటీల నుంచి తనకు పెద్ద సంఖ్యలో మెసేజ్‌లు వచ్చినట్టు చెప్పారు. "వారి మనోభావాలను నేను అర్థం చేసుకోగలను. నేను కూడా పూర్వాంచల్ ఎంపీనే. కోవిడ్ సమయంలో వారి పట్ల కొన్ని పార్టీలు అనుచితంగా వ్యవహరించాయి. ఢిల్లీలోని బలవంతంగా పంపేశారు. కానీ బీజేపీ ప్రభుత్వం పూర్వాంచల్, బీహార్ ప్రజలకు ఎప్పుడూ బాసటగా ఉంటుంది" అని అన్నారు. కేంద్రంలో బిజెపి మూడోసారి దేశానికి తాను సేవలందిస్తున్నానంటే దేశంలోని మహిళల ఆశీర్వాదమే కారణమని అన్నారు. మోడీ ఇచ్చే ప్రతి హామీలోనూ మహిళలకు కీలక భూమిక ఉంటుందని స్పష్టంచేశారు. కాంగ్రెస్, ఆప్ పార్టీల అవినీతిపై మోడీ విమర్శలు గుప్పించారు. అవినీతిలో రెండూ ఒకటేనని విమర్శించారు. ప్రజలు సంపాదించుకునే దానిపై మాజీ ప్రధానులు జహహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ భారీగా పన్నులు వడ్డించే వారని, కానీ తమ ప్రభుత్వం పన్నుభారాన్ని సులభతరం చేసిందని వివరించారు. ఢిల్లీని ఆప్ ప్రభుత్వం నుంచి విముక్తి చెప్పాలని కార్యకర్తలందరినీ కోరుతున్నానని మోడీ తెలిపారు.

# బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి

(మొదటి తరువాయి)

ఆర్. కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణంలో బీసీ జాక్ జిల్లా అధ్యక్షులు సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షతన 'బీసీల రాజకీయ యుద్ధభేరి' బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీలు ఉద్యమ పంథా మార్చాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. జాట్‌లు చేసిన ఉద్యమంతో వారికి రిజర్వేషన్లు దక్కాయన్నారు. అగ్ర కులాల లెక్కలు లేకున్నా రిజర్వేషన్లు పెట్టి వారికి అమలు చేస్తుంటే కోర్టులు జోక్యం చేసుకోవడం లేదని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తుంటే నిలిపివేస్తున్నాయన్నారు. రాజ్యాంగాన్ని మార్చైనా బీసీలకు రిజర్వేషన్లను పెంచాలని, లేదంటే సుప్రీంకోర్టు తన నిర్ణయాన్నైనా మార్చుకోవాలని కోరారు. ఐక్యంగా తెగించి పోరాడితే బీసీలకు రిజర్వేషన్లు పెరుగుతాయన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను పెంచకపోతే రాష్ట్రం రణరంగమవుతుందని హెచ్చరించారు. ఒకవైపు ఉద్యమం చేస్తూనే మరోవైపు పిల్లల్ని బాగా చదివించాలన్నారు. 75 ఏండ్లలో బీసీ ముఖ్యమంత్రి ఒక్కరూ కాలేదన్నారు. తమిళనాడులో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేయడం లేదు : రాజ్యసభ సభ్యులు విల్సన్ తమిళనాడులో 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను అమలు చేయడం లేదని రాజ్యసభ సభ్యులు విల్సన్ తెలిపారు. దేశంలో తమిళనాడులో మాత్రమే 69 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నామని తెలిపారు. 50 శాతం బీసీలకు, 18 శాతం ఎస్సీలకు, 1 శాతం ఎస్టీలకు రిజర్వేషన్లను అమలు చేస్తున్నామన్నారు. జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2, 3 శాతం జనాభా లేని కులాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. మనం మేల్కొవాలని, సమయం ఆసన్నమైందని, మీరంతా ఢిల్లీకి వచ్చి కేంద్రానికి హెచ్చరిక చేయాలని తెలిపారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలవుతున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టభద్రులు, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కులగణనలో బీసీల లెక్క తేలినందున రాజ్యాధికారం కోసం బీసీలు ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. ఈ సభలో బీసీ మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, బీసీ మేధావుల ఫోరం కన్వీనర్, పూర్వ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, జమాతే ఇస్లామి తెలంగాణ అధ్యక్షులు ఎంకేఎం జాఫర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్రిష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాందేవ్ బాబాకు కేరళ కోర్టు షాక్

(మొదటి తరువాయి)

ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు, తప్పుడు ప్రచారాల నేపథ్యంలో కేరళ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ కేసు నమోదు చేశారు. దీనిపై పాలక్కాడ్ జిల్లా కోర్టు విచారణ నిర్వహిస్తోంది. ఈ నెల 1న విచారణకు హాజరు కావాలని న్యాయస్థానం ఆదేశించగా వారిద్దరూ హాజరు కాలేదు. దీంతో బాబా రాందేవ్, బాలకృష్ణలపై కోర్టు తాజాగా అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ నెల 15న తిరిగి విచారణ చేపట్టనున్నట్టు వివరించింది. విచారణకు హాజరు కోసం ఇద్దరిపై అరెస్టు వారెంట్ జారీ చేసింది. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వాణిజ్య ప్రకటనల నేపథ్యంలో ఇప్పటికే పతంజలికి చెందిన 10 దివ్య ఫార్మసీ ఉత్పత్తుల తయారీ లైసెన్స్ రద్దయిన విషయం తెలిసిందే. ఆయుర్వేద ఉత్పత్తులతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ రాందేవ్ బాబాపై దేశంలోని పలు వైద్య సంఘాలు ఇప్పటికే ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన విషయం విదితమే. తాజాగా కోర్టు తీర్పుతో మార్కెట్‌లోనూ పతంజలి విశ్వసనీయత దెబ్బతిని నష్టపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు

# 15లోగా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

(మొదటి తరువాయి)

ఆయన తనను కలిసిన నేతల తో మాట్లాడారు. ఈ నెల 15లోగా ఎ న్నికల నోటిఫికేషన్ రానున్నదని తెలిపారు.ఇందుకు కార్యకర్తలు, నాయకు లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇప్పటివరకు జోరుగా సాగుతున్న ఊహాగానాలకు మంత్రి వ్యాఖ్యలు ఊతమిచ్చినట్లయింది. 10లోగా నోటిఫికేషన్ ఇచ్చి 15న షెడ్యూల్ ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతున్నది. పంచాయతీ ఎన్నికలు మార్చి మొదటి వారంలో జరిగే అవకాశం ఉన్నదని భావిస్తున్నారు.

## తెలుగు పంచాంగం 3 /2/2025,సోమవారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:46
సూర్యాస్తమయం: సాయంత్రం 6:10
తిథి:
శుక్ల పక్ష పంచమి
ప్రారంభం: ఫిబ్రవరి 2 రాత్రి 10:20
నక్షత్రం:
అశ్విని
ప్రారంభం: ఫిబ్రవరి 3 ఉదయం 6:05
ముగింపు: ఫిబ్రవరి 4 ఉదయం 7:48
శుభ సమయాలు:
అమృతకాలం: ఉదయం 9:55 నుండి 11:40 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 8:10 నుండి 9:35 వరకు
యమగండం: ఉదయం 10:55 నుండి 12:20 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 8:30 నుండి 9:15 వరకు
మధ్యాహ్నం 2:50 నుండి 3:32 వరకు
వర్జ్యం: రాత్రి 9:30 నుండి 11:15 వరకు
పండితుల సూచన:
సోమవారం పరమశివుని పూజకు అత్యంత శ్రేయస్సుగా ఉంటుంది. శివలింగాభిషేకం, బిల్వపత్రార్చన, మరియు రుద్రపఠనం విశేష ఫలితాలను ఇస్తాయి.

## ఉపాధి హామీ కూలీలకు పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లించాలి..

**-జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి.**




కేసముద్రం,ఫిబ్రవరి 2, (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఆదివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగడ్డలో రాపోలు సమ్మయ్య అధ్యక్షతన సమావేశమైన సందర్భంగా సిఐటియు నాయకులు జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024వ సంవత్సరంలో ఉపాధి హామీ కూలీలు ఆటోలలో వెళ్లి కూలి పనులు చేసిన ఇప్పటివరకు కూలీలకు డబ్బులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం కూలీలకు డబ్బులు చెల్లించడంలో అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లించాలని, లేనియెడల సంబంధిత ఆఫీసు ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో ధర్నా చేపడతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనికి ముడి పెట్టకుండా నిరుపేదలందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రాపోలు యాకమ్మ భూలక్ష్మి ఆలకుంట్ల సమ్మక్క ముద్దంగుల సరిత రాపోలు స్వరూప సావిత్ర సమ్మక్క ముద్దంగుల శారద సంపత్ సరిత రాజు శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎస్ ఎన్ పరిశ్రమలో స్థానిక యువతకే పెద్ద పీట

**-యువతలో సాంకేతిక నైపుణ్యం పెంచేందుకు శిక్షణ కేంద్రాలు**
**-షాద్ నగర్ అభివృద్ధికి కృషి చేస్తా**
**-పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మన్నె జీవన్ రెడ్డి**



**షాద్ నగర్, ఫిబ్రవరి 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: షాద్ నగర్ నియోజకవర్గంలోని ఎంఎస్ ఎన్ పరిశ్రమలలో స్థానిక యువతకు పెద్దపీట వేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ నాయకుడు మన్నె జీవన్ రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తో కలిసి ఆయన మాట్లాడారు. షాద్ నగర్ నియోజకవర్గం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నా, రంగారెడ్డి జిల్లాలో ఉన్నా నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. స్థానిక ఎం ఎస్ ఎన్ పరిశ్రమలలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, అందుకు సరిపోయిన సాంకేతిక, నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇస్తామని తెలిపారు. షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని జీవన్ రెడ్డి అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణపై కేంద్రం చిన్న చూపు..!

**-బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా..!**
**-తెలంగాణలో 8 మంది బిజెపి ఎంపీలు..!**
**-ఇద్దరు కేంద్ర మంత్రులు..!**
**-సమాధానం చెప్పాలి..!**
**-షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్.!**



షాద్ నగర్, ఫిబ్రవరి 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కేంద్ర బడ్జెట్ 2025 -26 లో తెలంగాణకు మరోసారి తీవ్ర అన్యాయం జరిగిందనీ ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు అంతంత మాత్రంగానే ఉన్నాయనీ తాగునీటి సాగునీటి ప్రాజెక్టుల ఊసే లేదనీ పెట్రోల్ సుంఖలను పెంచేలా బడ్జెట్ ఉందనీ షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ మీడియా ముఖంగా కేంద్రంపై విమర్శలు గుప్పించరు నిరు పేదల వద్ద అత్యధికంగా వసూలు చేసిన జీఎస్టీ బిల్లును దోచి కార్పొరేట్ శక్తులకు అప్పచెప్తున్నారని నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించేలా బడ్జెట్ లేదని ధరలు నియంత్రించే విధంగా లేదని రాష్ట్రాల నుంచి కేంద్రానికి వెళ్తున్న ఆదాయంలో తిరిగి రాష్ట్రాలకు చెల్లిస్తుంది మాత్రం 22 శాతం ధనవంతులు తీసుకున్న లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నారని ద్రవ్యోల్బనం పెరుగుతున్న తరుణంలో పేదలపై పన్నులు వేయడం సరైంది కాదనీ సామాజిక అంశంపై బడ్జెట్ కుదించారనీ పారిశ్రామిక రంగానికి చాలా వరకు తగ్గించారు ఇది పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంది బడ్జెట్ లో తెలంగాణ పేరు ఎక్కడ ప్రత్యేకంగా ప్రస్తావించలేదు కొత్త కార్యక్రమాల పథకాలకు విద్యాసంస్థలకు నిధులు కేటాయించలేదు ముఖ్యమంత్రి చేసిన వినతులను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోలేదు రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా విభజన చట్టంలోని అంశాలను అమలు చేయాలని కొత్తగా ప్రతిపాదించిన వాటికి నిధులు ఇవ్వాలని కేంద్రాని కోరింది ఇందులో మెట్రో రెండోదశకు నిధులు కేటాయింపు ప్రధానమైనది మెట్రో నిధుల విషయంలో కేంద్రంపై రాష్ట్రం ఎన్నో ఆశలు పెట్టుకుంది ఈ నిధుల ద్వారా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది దీనిలో భాగంగా ప్రైవేట్ సంస్థలు లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెట్రో రెండో దశను చేపట్టాలని సీఎం ఆలోచన చేశారు ఈ మేరకు ప్రధానికి వినతి పత్రం కూడా అందజేశారు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్ కు వినతిపత్రం సమర్పించారు డిపిఆర్ ను రూపొందించి కేంద్రానికి పంపించారు కానీ ఆశించిన ఫలితం మాత్రం రాలేదు బడ్జెట్ లో కేటాయించకుండా నిధులు విడుదల చేయడం అనేది కష్టతరమైన విషయమని నిపుణులు చెబుతున్న పరిస్థితుల్లో కూడా పన్నుల వాటాలో పెంపు లేదు విభజన చట్టం హామి మేరకు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సి ఉన్నది కానీ దీనిపై ఎలాంటి కదలిక లేదు దీంతో పాటు పిఎం ఆవాజ్ యోజన ఇళ్లలో రాష్ట్రానికి 20 లక్షల ఇడ్లు కేటాయించాలని సీఎం కేంద్రాన్ని కోరారు అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని కోరారు నగరపాలక సంస్థలు ఇతర మున్సిపాలిటీలు అభివృద్ధికి పునర్జీవనానికి స్కిల్ యూనివర్సిటీ ట్రైబల్ యూనివర్సిటీ దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఐఐఎం ఏర్పాటు సైనిక్ స్కూల్ నవోదయ విద్యాలయాలు ఇలా కేంద్రాన్ని తెలంగాణ అడిగిన కనీసం స్పందించలేదు పన్నుల వాటా కేటాయింపులు పెంచలేదు జాతీయ రహదారులు, రైల్వే లైన్ లు, నూతన పారిశ్రామిక కారిడార్ లు డ్రై పోర్టు కు నిధులపై నీటి ప్రాజెక్టుల ప్రస్తావన రాలేదనీ అన్నారు ఈ కార్యక్రమంలో టిటిడి మాజీ బోర్డు సభ్యులు మన్నె జీవన్ రెడ్డి షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ రఘు చెంది తిరుపతి రెడ్డి ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల శ్రీకాంత్ రెడ్డి బల్ రాజ్ గౌడ్ చంద్ర శేఖర్ కొమ్ము కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ హైకోర్టు జడ్జ్ ఈవి వేణుగోపాల్ చేతుల మీదుగా కరాటే అవార్డును అందుకున్న వేముల వెంకటేష్




**హైదరాబాద్, ఫిబ్రవరి 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: హైదరాబాదులోని లయన్స్ భవన్, సికింద్రాబాద్‌లోని హోటల్ ప్యారడైజ్ వద్ద కరాటే ఫెడరేషన్ ఆఫ్ షోటోకాన్ ఇండియా అవార్డు సేరెమనీ 2025 నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు జడ్జ్ ఈవి వేణుగోపాల్ చేతుల మీదుగా కరాటే అవార్డును అందుకున్న వేముల వెంకటేష్ కరాటే మాస్టర్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హైకోర్టు జడ్జ్ ఈవి వేణుగోపాల్, కరాటే ఫెడరేషన్ ఆఫ్ షోటోకాన్ ఇండియా ఫౌండర్ గణేష్, తెలంగాణ కరాటే ఫెడరేషన్ ఆఫ్ షోటోకాన్ ఇండియా ప్రెసిడెంట్ రాజిరెడ్డి, తెలంగాణ కరాటే ఫెడరేషన్ ఆఫ్ షోటోకాన్ ఇండియా జనరల్ సెక్రెటరీ ఎండి తాజుద్దీన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల నుండి కరాటే మాస్టర్స్ పాల్గొన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి కి చెందిన వేముల వెంకటేష్ మాస్టర్, కరాటే ఫెడరేషన్ ఆఫ్ షోటోకాన్ ఇండియా ఆర్గనైజేషన్ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించి, కరాటే ఫెడరేషన్ ఆఫ్ షోటోకాన్ ఇండియా అవార్డును తెలంగాణ హైకోర్టు జడ్జ్ ఈవి వేణుగోపాల్ చేతుల మీదుగా అందుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సందీప్ దీక్షిత్ మద్దతుగా ప్రచారం చేసిన మల్లురవి, మధు యాష్కీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సందీప్ దీక్షిత్ మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ ప్రచారం సందర్భంగా డాక్టర్ మల్లురవి మాట్లాడుతూ, “సందీప్ దీక్షిత్ అభ్యర్థిత్వం కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతు అందిస్తుంది. ఆయన నాయకత్వంలో ప్రజలకు మంచి సేవలు అందించబడతాయి” అని అన్నారు. మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ, “సందీప్ దీక్షిత్ అభ్యర్థిత్వం ప్రజలకు న్యాయం చేస్తుంది. ఆయన నాయకత్వంలో ప్రజలకు మంచి సేవలు అందించబడతాయి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో వికాసం సాధించాలి

**-బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి**



**వర్ధన్నపేట,02ఫిబ్రవరి,**(నీలగిరి ఎక్స్ ప్రెస్)
యువత అన్ని రంగాల్లో వికాసం సాధించినప్పుడే సంపూర్ణంగా వ్యక్తిత్వ వికాసం సాధించినట్టని బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ నగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వర్ధన్నపేట రెడ్డిపాలెంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరై క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసంలో మూడు ప్రధానమైన అంశాలుంటాయని,మనోవికాసం, శారీరక వికాసం,ఆధ్యాత్మిక వికాసం అని తెలిపారు. నాడు స్వామి వివేకానంద ఇనుప కండరాలు,ఉక్కు నరాలు,వజ్ర సంకల్పం ఉన్న 100 మంది యువత చాలు దేశ భవిష్యత్తును మార్చటానికి అన్నారని అంతటి గొప్పది యువశక్తి అని తెలిపారు.ప్రస్తుత టెక్నాలజీ యుగంలో యువత ఆన్లైన్ గేమ్ లకు, సెల్ ఫోన్ లకు,సోషల్ మీడియాలకు అలవాటు పడి శారీరక క్రీడలు ఆడటం మర్చిపోతున్నారని ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమని సూచించారు. క్రీడా మైదానంలో యువత సంఖ్య తగ్గినప్పుడు దేశం నిస్సత్తువలోకి నెట్టబడుతున్నట్టు సంకేతమని తెలిపారు.అత్యంత ఎక్కువ యువశక్తి గల యువ సంపన్నమైనది మన దేశం.కాబట్టి,యువత ఆరోగ్యంగా శారీరకంగా దృఢంగా మానసికోల్లాసంగా ఉన్నప్పుడే దేశం సర్వతోన్ముఖాభివృద్ధి చెందినట్టని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి,మాజీ ఐనవోలు దేవస్థాన చైర్మన్ సిలివేరు కుమారస్వామి,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్,మండల యూత్ అధ్యక్షుడు పొనుగోటీ చందర్ రావు,మరుపట్ల వేణు,అంబేద్కర్ నగర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తూల్ల శివ,ఐత ఎల్లయ్య,తోటకూరి శ్రీధర్,తిరుపతి సురేష్,ఆరెల్లి నాగార్జున,జనగం సృజన్,బంక సుధీర్,తాటికాయల అనిల్,గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ లు,బరిగల డానియల్, మునిగాల రాములు,తాటికాయల నాగరాజు, చీటూరి శ్యాంబాబు,వెంకటేష్,అనపర్తి శ్యాంబాబు, గువ్వ రాజేష్,పురుషోత్తం,దోమల నవీన్,భాస్కర్, సుమన్ గౌడ్,శివ,శివరాత్రి గణేష్,చింత మనోహర్, మారపల్లి అభిషేక్,అరూరి నరేందర్,దాసరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర సామాజిక న్యాయ, సాధికారిత శాఖ సహాయమంత్రి రాందాస్ ఆత్వాలేని మర్యాదపూర్వకంగా కలిసి వివిధ అంశాలు చర్చించిన టీఎస్-ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.లక్ష్మీనివాస్

# సంపన్నుల బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

**-కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి**
**-సిపిఎం నేత మండ్ల ఆంజనేయులు**

**గోపాల్ పేట్,ఫిబ్రవరి 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):**



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు మరోసారి తీరని అన్యాయం జరిగిందని సిపిఎం నేత మండ్ల ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025- 26 బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైనది రైతులు. వ్యవసాయ ఉపాధి కార్మికులకు. అసంఘటిత రంగా కార్మికులకు పేదలకు విద్యార్థి యువకులకు ఈ బడ్జెట్ లో అన్యాయం జరిగింది నిధుల కేటాయింపు కోతలు జరిగాయన్నారు. ఆహార భద్రతకు నిధులు తగ్గించారని ఇది ముమ్మాటికి ప్రజా వ్యతిరేక ప్రభుత్వమే అని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులు లో కేటాయించకపోవడం బాధాకరమని కేంద్ర ప్రభుత్వం మరోసారి తెలంగాణ రాష్ట్రానికి ఐఐఎం ఐఐటీ, సైనిక్ పాఠశాలలు కేంద్ర విద్య సంస్థలు రాష్ట్రానికి రావలసి ఉండగా కేంద్ర విద్య సంస్థలను కేటాయించకుండా మరోసారి తెలంగాణ విద్యార్థులు పట్ల సవితి తల్లి ప్రేమను అదేవిధంగా కార్పొరేట్లకు బడా పెట్టుబడిదారులకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్ ఉందని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ వల్ల ఒరిగింది ఏమీ లేదని తెలంగాణ ప్రాంతం పై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూయించడం నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# పలు వివాహ వేడుక లో పాల్గొన్న మాజీ మంత్రి



**వనపర్తి, ఫిబ్రవరి 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆదివారం న్యూమేఫెయిర్ కన్వెన్షన్ శంషాబాద్ లో జరిగిన అల్వాల కుప్పిరెడ్డి వెంకటసుబ్బారెడ్డికుమార్తె వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్ బీ ఎం అర్ సార్థ కన్వెన్షన్ మన్నేగుడ సాగర్ రోడ్ లోజరిగిన జెనరల్ సెక్రటరీ మజ్దూర్ యూనియన్ టీ యస్ అర్ టి సి అశ్వద్ధామ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరైనమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వెల్దండలో ఉచిత మెగా వైద్య శిబిరం




**వెల్దండ, ఫిబ్రవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్**
: వెల్దండ మండల పరిధిలోని కోట్ర గ్రామంలో మెట్రో మల్టీస్పెషల్టి హాస్పిటల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 300 పైగా రక్త పరీక్షలు చేసి, వారి ఆరోగ్య సమస్యలపై వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్ గౌడ్, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, హాస్పిటల్ యాజమాన్యం రమేష్ గౌడ్, శ్రీకాంత్, సురేష్, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ప్రయోజనాల పేరుతో పులి మూత్రాన్ని అమ్ముతున్న చైనా జూ- తీవ్ర విమర్శలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చైనాలోని ఓ జూ ఆరోగ్య ప్రయోజనాల పేరుతో పులి మూత్రాన్ని అమ్మడం తీవ్ర విమర్శలకు గురవుతోంది. సిచువాన్ ప్రావిన్స్‌లోని యాన్ బిఫెంగ్ షియా వైల్డ్‌లైఫ్ జూ 250 గ్రాముల పులి మూత్రాన్ని 50 యువాన్ (సుమారు ?600)కు విక్రయిస్తోంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, మంటలు, కండరాల నొప్పుల చికిత్సకు ఇది ఉపయోగపడుతుందని ప్రచారం చేస్తోంది.

**వినూత్నమైన వినియోగ సూచనలు**
జూ అధికారులు, పులి మూత్రాన్ని తెల్ల తాగునీటిలో లేదా వైన్‌లో మేళవించి తాగాలని సూచిస్తున్నారు. అలాగే, అల్లం ముక్కలతో కలిపి నొప్పి ఉన్న ప్రదేశానికి రాయాలని సూచిస్తున్నారు. అయితే, దీనిని తాగిన తర్వాత అలర్జీ లక్షణాలు కనిపిస్తే, వెంటనే మానుకోవాలని హెచ్చరించారు.
ఈ మూత్రాన్ని పులులు మూత్ర విసర్జించిన తర్వాత బేసిన్లలో సేకరిస్తున్నట్లు జూ సిబ్బంది పేర్కొన్నారు. అయితే, ఇది శుద్ధి ప్రక్రియను అనుసరించిందా లేదా అనే అంశంపై స్పష్టత లేదు.

**నిపుణుల తీవ్ర వ్యతిరేకత**
వన్యప్రాణి నిపుణులు, పర్యావరణ కార్యకర్తలు ఈ ప్రవర్తనను తీవ్రంగా ఖండించారు. పులి మూత్రానికి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేవని స్పష్టం చేశారు.
ఇది తీవ్రంగా ఆందోళన కలిగించే అంశం," అని ఓ వన్యప్రాణి పరిశోధకుడు పేర్కొన్నారు. "ఇలాంటి అశాస్త్రీయ ఆరోగ్య నమ్మకాల వల్ల పులుల అక్రమ వేటకు ఉత్సాహం పెరుగుతుందనే భయం ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా పులుల సంరక్షణకు చేటుగా మారవచ్చు." చైనాలో సంప్రదాయ వైద్యంలో జంతువుల భాగాలను ఉపయోగించడం కొత్త విషయం కాదు. అయితే, వన్యప్రాణి సంరక్షణ సంస్థలు ఇలాంటి మానవ శరీరానికి హానికరమైన, పర్యావరణానికి చేటు కలిగించే ఆచరణలను నియంత్రించేందుకు కృషి చేస్తున్నాయి. ఈ వివాదం ముదురుతున్న తరుణంలో, పర్యావరణవేత్తలు ప్రభుత్వాన్ని కఠిన నియంత్రణలు అమలు చేయాలని, ఈ తరహా వన్యప్రాణి దోపిడీని అరికట్టేందుకు అవగాహన పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పర బ్రహ్మ స్వరూపిణి ని స్మరించుకుందాం

**-విద్య వల్ల వినయం వినయం వల్ల సర్వం కలుగుతుంది**
**- అగ్ని ధార పాఠకులకు వసంత పంచమి శుభాకాంక్షలు**




**వనపర్తి, ఫిబ్రవరి 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సరస్వతి మాతను పరబ్రహ్మస్వరూపినిగా పిలుస్తామని,విద్యా,జ్ఞానము, మానవులలో ఉండే కళలను సరస్వతి మాత ప్రతిరూపాలుగా పిలుచుకుంటామని వసంత పంచమి సందర్భంగా నీలగిరి ఎక్స్‌ప్రెస్ న్యూస్ పాటకులకు, యావత్ మానవ సమాజానికి గంగవరం రామకృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. హిందూ పంచాంగం ప్రకారం ప్రకారం, ప్రతి ఏడాది మాఘ మాసంలో శుద్ధ పంచమి రోజున వసంత పంచమిని హిందువులు జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున సంగీతం, కళలకు దేవత అయిన సరస్వతీ దేవిని ప్రత్యేకంగా పూజిస్తారు. ఈ పవిత్రమైన రోజే సరస్వతీ దేవి జన్మించినట్లు పురాణాల ద్వారా తెలుస్తుంది. ఈ పండుగ పర్వదినాన ప్రతి ఒక్క పాఠశాల, కళాశాలతో పాటు ప్రముఖ బాసరలోని సరస్వతీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈరోజున సరస్వతీ దేవిని పూజించిన వారికి ఎంతో పుణ్యం లభిస్తుందని నమ్ముతారు. అంతేకాదు పిల్లలకు ఈరోజున అక్షరాభ్యాసం చేయించడం వల్ల వారు త్వరగా పురోగమిస్తారని, ఇంట్లో కూడా సానుకూల శక్తి ప్రవాహం పెరుగుతుందని, మనసు ఏకాగ్రతతో ఉంటుందని నమ్ముతారు. ఇదిలా ఉండగా.. ఈ సందర్భంగా వసంత పంచమి శుభ ముహూర్తం ఏ సమయంలో వచ్చింది.పూజా విధానం, వసంత పంచమి ప్రాముఖ్యతలేంటనే ఆసక్తికరమైన అంశాలను ప్రతి ఒక్కరూతెలుసుకోవాలిఅనే ఉంటుంది.2025లో, వసంత్ పంచమి ఫిబ్రవరి 2, ఆదివారం జరుపుకుంటారు. పవిత్రమైన పంచమి తిథి ఐదవ చంద్ర రోజు ఫిబ్రవరి 2న ఉదయం 9.14 గంటలకు ప్రారంభమై ఫిబ్రవరి 3న ఉదయం 10:30 గంటలకు ముగుస్తుందని, దేవుని పూజించే విధానము సరస్వతీ దేవికి కుడిచేతితో తెల్లటి చందనం, పసుపు, తెలుపు పూలు సమర్పించాలి. ప్రసాదం నైవేద్యం కోసం, స్ఫటికాకార చక్కెర, పెరుగు, తీపి పదార్థం మిశ్రమాన్ని సిద్ధం చేయాలి. కేసర్ మిశ్రిత ఖీర్ అత్యంత ఆదర్శ నైవేద్యంగా అమ్మవారికి సమర్పిస్తారు.

# కేంద్ర బడ్జెట్ పై ట్యాంకు బండ్ పై ధర్నా..

**పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి..**




**కేశంపేట, ఫిబ్రవరి 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో నిధుల కేటాయింపులు చేయకపోవడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ జడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు.ఫ్లకార్డు ప్రదర్శించి తెలంగాణకు కేంద్ర బడ్జెట్లో కేటాయింపులేవి అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు నిధుల కేటాయింపులు అలసత్వం ప్రదర్శిస్తుందని విమర్శించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందున, రాష్ట్రానికి నిధుల కేటాయింపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. రాష్ట్రం నుంచి జీఎస్టి రూపంలో అధిక నిధులు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం. ప్రజల సంక్షేమం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న బడ్జెట్లో ఎందుకు నిధులు కేటాయింపు చేయించలేకపోయారో తెలుపాలని డిమాండ్ చేశారు.

# సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్



**మహబూబ్ నగర్, ఫిబ్రవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట్ మండల గిరిజన సంఘం ఉపాధ్యక్షులు కాట్రావత్ భాస్కర్ నాయక్, శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15వ తేదీన ఉన్నందున ఆ రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. 'ఈనెల 15వ తేదీన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉన్నందున దేశవ్యాప్తంగా అన్ని గిరిజన తండాల్లో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బంజారా జాతి బిడ్డలు ఘనంగా నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే ఓ నిర్ణయం తీసుకొని సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని" కాట్రావత్ భాస్కర్ నాయక్ డిమాండ్ చేశారు.

# నియోజకవర్గంలో ఎస్సీ ,ఎస్టీ ప్రాంతాల రోడ్లకు మహార్దశ

**-తండాలకు, ఎస్సీ కాలనీలలో రోడ్ల నిర్మాణానికి 16 కోట్లు నిధులు మంజూరు**
**-ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి**

వనపర్తి, ఫిబ్రవరి 2(నీలగిరి ఎక్స్ ప్రెస్) : వనపర్తి నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ ఆవాస ప్రాంతాలకు నూతనంగా రోడ్లు వేయుటకు నిధులు మంజూరు అయినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తెలిపారు. నిధుల మంజూరు జీవో కాపీని విడుదల చేశారు.జీవో ఆర్టీ నెంబర్ 71 ప్రకారం తండాల రోడ్ల నిర్మాణానికి 6 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. జి ఓ ఆర్ టి నెంబర్ 78 ప్రకారం ఎస్సీ కాలనీలలో సీసీరోడ్ల నిర్మాణానికి 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ జీవో లు ప్రభుత్వం జారీ చేసిందని పేర్కొన్నారు. నిధుల



మంజూరీకి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క , జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు , నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి లకు ఆయనకృతజ్ఞతలు తెలిపారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గిరిజన తండాలకు, ఎస్సీ కాలనీలలో రోడ్ల నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నా అభ్యర్థన మేరకు ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలకు 16 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ జీవోలనుజారీ చేసిందన్నారు. దీంతో నియోజకవర్గం పరిధిలోని పలు తండాలకు రహదారుల నిర్మాణం, నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణాలను చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ రహదారుల నిర్మాణంతో పల్లె ప్రాంతాల్లోని ఆవాస ప్రాంతాలన్నింటికీ రోడ్డు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## తెలంగాణ బిజెపికి ఇచ్చింది 8 మంది ఎంపీలు..!

**తెలంగాణకు బిజెపి ఇచ్చింది గుండు సున్నా..!**



హైదరాబాద్, ఫిబ్రవరి 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ బిజెపికి 8 మంది ఎంపీలను ఇస్తే బీజేపీ మాత్రం తెలంగాణకు గుండు సున్న ఇచ్చిందని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు హైదరాబాదు ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం దగ్గర జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు బహిరంగ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు కాకుండా పెట్టుబడిదారులకు కార్పొరేట్ వర్గాలకు ఉపయోగపడేలా ఉందని దీని వల్ల పూర్తిగా పేదలకు అన్యాయం జరుగుతుందని అన్నారు ఇంత జరుగుతున్న తెలంగాణ బిజెపి ఎంపీలు ఎందుకు నిలదీయలేకపోతున్నారని ప్రశ్నించారు పెద ప్రజలకు అన్యాయం జరగనివ్వమని అన్నారు..

## బీచుపల్లి శ్రీ కోదండ రామాలయంలో సామూహిక అక్షరాభ్యాసం



బిచుపల్లి,ఫిబ్రవరి 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)
జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రం బీచుపల్లి పుణ్యక్షేత్రం శ్రీ కోదండ రామస్వామి దేవస్థాన ప్రాంగణంలో ఉన్న సరస్వతి ఆలయంలో పునర్వాస నక్షత్రం రెండు రోజులు కలిసి రావడంతో ఈరోజు ఉదయం నుండి ఆలయ అర్చకులు దినకరాచార్యులు, భువనచంద్ర స్వాముల ఆధ్వర్యంలోఅమ్మ వారి సమక్షంలో ఆదివారం 50 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించినట్లు ఆలయ మేనేజర్ సురేందర్ రాజు తెలుగు చేశారు యధావిధిగా మూడవ తారీకు కూడా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించబడును కావున భక్తులు సోమవారం రోజు కూడా కార్యక్రమానికి హాజరు కాగలరని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వివిధ రాష్ట్రాల నుండి చిన్నారులను తీసుకొని తల్లిదండ్రులు వచ్చి అక్షరాభ్యాసంలో పాల్గొనడం జరిగింది వారికి అమ్మవారి యొక్క తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది.

# మత్తు వదలరా! హైదరాబాద్‌లో మద్యం మత్తులో తేలిపోతున్న యువత

హైదరాబాద్, ఫిబ్రవరి 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మరియు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు ఎంతటివైనా శ్రద్ధగా అమలు చేసినా కొందరు యువతులు మాత్రం మద్యం మత్తులో తేలిపోతున్నారు. రోడ్డుపై మద్యం సేవించడం, బహిరంగంగా తాగుతూ వాహనం నడిపించడం వంటి చర్యలు ప్రజలకు మరియు ఇతర వాహనదారులకు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈరోజు మధ్యాహ్న సమయంలో నగరంలోని గుర్రంగూడ నుంచి అల్మాస్‌గూడకు వెళ్లే ప్రధాన రహదారిపై ఒక యువకుడు ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ చేతిలో మద్యం బాటిల్ పట్టుకుని తాగుతూ వెళ్తున్న దృశ్యం నీలగిరి ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి కెమెరా కంటికి చిక్కింది. ప్రభుత్వం రోడ్డు భద్రతపై ఎన్ని చర్యలు తీసుకున్నా, పోలీసులు ప్రత్యేక డ్రంకెన్ డ్రైవింగ్ తనిఖీలు ఎంత కఠినంగా ఉన్నా, కొందరు నిర్లక్ష్యంతో, బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తున్నారు. ఆదివారం కావడంతో రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండటాన్ని ఆసరాగా తీసుకున్న యువకుడు బహిరంగంగా మద్యం సేవిస్తూ వాహనం నడపడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ తరహా ప్రమాదకరమైన చర్యలు సామాన్య ప్రజలకు ప్రాణహాని ముప్పును పెంచుతున్నాయి. మద్యం మత్తులో రోడ్డుపై దూసుకెళ్లే యువతను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని నగర వాసులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డుపై నిర్లక్ష్యంగా మద్యం సేవించి ప్రయాణించే వ్యక్తులపై ఉక్కుపాదం





మోపాలని పోలీసు శాఖకు సూచిస్తున్నారు. "రోడ్డు ప్రమాదాల ప్రధాన కారణాల్లో డ్రంకెన్ డ్రైవింగ్ ఒకటి. ఈ ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు బలవుతున్నాయి. కఠిన చర్యలు లేకుండా ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర ప్రమాదకరం." అని నగరానికి చెందిన సామాజిక కార్యకర్త ఒకరు వ్యాఖ్యానించారు. ప్రభుత్వం, పోలీసులు బహిరంగంగా మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. డ్రంకెన్ డ్రైవింగ్ తనిఖీలను మరింత కఠినతరం చేయాలి. సీసీటీవీల ద్వారా నేరగాళ్లను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రజల్లో మద్యం ముప్పుపై మరింత అవగాహన పెంచాలి. "రూల్స్ అందరికీ సమానమే. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మద్యం తాగి వాహనం నడిపితే కేవలం వారి ప్రాణాలకే కాకుండా, ఇతరుల ప్రాణాలకూ ముప్పు తెచ్చేలా ఉంటుంది." అని ఒక వృద్ధుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, హైదరాబాద్ నగరాన్ని మరింత భద్రంగా మార్చే విధంగా ప్రభుత్వం, పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## బడ్జెట్ లో కేంద్ర వివక్ష నిరసన తెలిపిన పిసిసి పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్...





అంబర్పేట్, ఫిబ్రవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసినందుకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ట్యాంక్ బ్యాండ్ పై అంబేత్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో శంభుల శ్రీకాంత్ గౌడ్ పీసీసీ కార్యదర్శి, ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అంబర్పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది.

## వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డిని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యషస్విని, చింతపల్లి అశోక్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్
హైదరాబాద్ పట్టణ పరిధిలోని కొత్తపేట బ్లూ పాక్స్ హొటల్‌లో నిర్వహించిన ఫంక్షన్‌లో పాలకుర్తి ఎమ్మెల్యే యషస్విని,చింతపల్లి అశోక్ రెడ్ మర్యాదపూర్వకంగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కె.వి.ఎన్. రెడ్డిని కలవడం జరిగింది. ఈ సమావేశంలో పలు వ్యవసాయ సంబంధిత విషయాలపై చర్చ జరిగినట్లు సమాచారం.

# గురుకుల ప్రవేశాల గడువు ఫిబ్రవరి 6 వరకు పొడిగింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న వివిధ గురుకులాల్లో ప్రవేశం కోసం దరఖాస్తులు స్వీకరించేందుకు గాను గడువును ఫిబ్రవరి 6 వరకు పెంచినట్లు డాక్టర్ వి.ఏస్. అలగు వర్షిణి ఒక ప్రకటనలో తెలిపారు. గురుకులాల్లో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశం కోసం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అంతకుముందు చివరి తేదీ 1 ఫిబ్రవరి 2025గా నిర్దేశించబడినప్పటికీ, ఇప్పుడది మరికొన్ని రోజులు, అనగా మరో ఐదు రోజులపాటు పొడిగించారు. ఇలా గడువు పెంచటానికి ప్రధాన కారణాలు వరుస సెలవులు రావడం మరియు దరఖాస్తులు అధిక సంఖ్యలో రాకపోవడం.

# గోకారం చెరువులో అక్రమ ఇసుక రవాణా

**-పట్టించుకోని అధికార యంత్రాంగం**



**చారగొండ, ఫిబ్రవరి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చారగొండ మండలంలోని గోకారం చెరువు నుండి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా యధేచ్ఛగా ఇసుక తరలింపులు జరుగుతున్నాయని, కానీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక రవాణాలు నియంత్రించకపోతే భవిష్యత్తులో ఇసుక కొరత ఏర్పడే ప్రమాదం ఉందని వారు తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేందుకు యంత్రాంగం ముమ్మర చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మహబూబ్ నగర్ పట్టణంలోని సక్సెస్ పాయింట్ స్టడీ సర్కిల్ ప్రారంభించిన డీకే అరుణ




**మహబూబ్ నగర్, ఫిబ్రవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఈ రోజు మహబూబ్ నగర్ పట్టణంలోని శెట్టి కాంప్లెక్స్ లో సక్సెస్ పాయింట్ స్టడీ సర్కిల్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న డీకే అరుణ మాట్లాడుతూ, "విద్యార్థుల్లో కాంపిటీటివ్ స్పిరిట్ ను పెంపొందించే ఇలాంటి కోచింగ్ సెంటర్ ను నిర్వాహకులు ఏర్పాటు చేయడం అభినందనీయం. భవిష్యత్ లో ఎంతో మంది విద్యార్థులకు ఈ స్టడీ సర్కిల్ మార్గదర్శకంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. సక్సెస్ పాయింట్ స్టడీ సర్కిల్ ద్వారా స్థానిక విద్యార్థులు అనేక కాంపిటీటివ్ పరీక్షలకు సన్నద్ధమవ్వగలుగుతారని, ఇది వారి కెరీర్ లో మైలురాయిగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కొత్త సెంటర్ ద్వారా విద్యార్థులు అధునాతన సదుపాయాలు మరియు అనుభవజ్ఞులైన అధ్యాపకులు ద్వారా ప్రయోజనాన్ని పొందవచ్చు.

# యూటీఎఫ్ నాయకుడికి ఘన నివాళి




**కల్వకుర్తి, ఫిబ్రవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి లో యూటీఎఫ్ సీనియర్ నాయకులు కానుగుల శంకరయ్య (టీచర్) గుండెపోటుతో మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని కల్వకుర్తి పట్టణంలోని టీఎస్యూటీఎఫ్ కార్యాలయంలో కొద్దిసేపు ఉంచి, పూల మాలలు వేసి యూటీఎఫ్ జెండా కప్పి నివాళులు అర్పించారు. మంచికి మారు పేరు అతను అని, మంచి నాయకుడ్ని కోల్పోయామని యూటీఎఫ్ నాయకులు విచారం వ్యక్తం చేశారు. అతని ఆశయాలు నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ సీనియర్ నాయకులు సర్ధార్, ఏ.పి మల్లయ్య, చిన్నయ్య, పరుషరాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కేంద్ర బడ్జెట్ ను విమర్శించే నైతిక హక్కు లేదు

**- నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**



**షాద్ నగర్, ఫిబ్రవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేంద్ర బడ్జెట్ పై స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. "కేంద్ర బడ్జెట్ పై చర్చకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ మరియు స్థానిక పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ అవసరం లేదు. పార్టీ కార్యకర్తలుగా బడ్జెట్ లో ప్రతీ అంశంపై మేము క్లారిటీ ఇస్తాం. కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఎమ్మెల్యే సిద్ధమా?" అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ దేశ ప్రయోజనాలు, అన్నివర్గాల ప్రజల సమగ్రాభివృద్ధి కోసం రూపొందించబడిందని, 2025 బడ్జెట్ ముఖ్యంగా దేశ వ్యాప్తంగా అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం, వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రవేశపెట్టబడిందని అన్నారు. "కేంద్ర బడ్జెట్ లో రక్షణ రంగం, విద్యుత్ రంగం, పరిశ్రమల ఉత్పత్తి, దేశ ఆర్థిక రంగాలను పెంపొందించే విధంగా ఉంది. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితిని ?3 లక్షల నుండి ?5 లక్షలకు పెంచనున్నాం. కిసాన్ క్రెడిట్ ద్వారా 7 కోట్ల మందికి పైగా రైతులు సులభంగా రుణాలు పొందగలుగుతారు. 2025 సంవత్సరంలో ?75 వేల స్టాండర్డ్ డిడక్షన్ తో కలిపి ?12.75 లక్షల వరకు పన్ను లేకుండా మోడీ ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలకు మద్దతుగా నిలుస్తుంది," అని తెలిపారు. రైతుల కోసం ప్రధానమంత్రి ధన ధాన్య యోజనను ప్రారంభించనున్నామని, ఈ కార్యక్రమం కింద దేశంలోని 1.7 కోట్లకు పైగా రైతులకు మద్దతు లభిస్తుందని, వ్యవసాయ ఉత్పత్తి తక్కువగా ఉన్న 100 జిల్లాలను ఈ కార్యక్రమంలో భాగం చేయనున్నామని, గ్రామీణ ప్రాంతాల శ్రేయస్సు కోసం రాష్ట్రాలతో కలిసి విధానాలను రూపొందిస్తామని అన్నారు. 'మోడీ ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. ముఖ్యంగా యువతకు, మహిళలకు, రైతులకు లాభం చేకూరుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షాద్ నగర్ రాకపోకలే కానీ అభివృద్ధి సంగతి ఏమైందని" అన్నారు. 'లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను నిర్మిస్తామని గత ప్రభుత్వం పలుమార్లు ప్రగల్భాలు పలికింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిర్మిస్తామని షాద్ నగర్ ప్రజలకు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రిజర్వాయర్ ఊసే లేదు. బీజేపీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డికి స్థానిక సమస్యలపై, లక్ష్మీదేవి రిజర్వాయర్ నిర్మించాలని బహిరంగ లేఖను ఇస్తే, నిర్మిస్తారా లేదా ప్రజలకు ఇంకా స్పష్టత ఇవ్వలేదు. రేవంత్ రెడ్డి ఇరు పార్టీ నాయకులను తిట్టడం తప్ప స్థానిక సమస్యలపై, అభివృద్ధి గురించి ఏమైనా మాట్లాడారా?" అని ప్రశ్నించారు.

# సమాజంలో పెరుగుతున్న పుకార్ల సమస్య



**- సామాజిక కార్యకర్త నరేష్ దండు**



నరేష్ దండు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
"సమాజంలో పుకార్లు, వతంతులు మరియు నిరాధార నిందలు వేయడం తీవ్రమైన సమస్యగా మారింది" అని సామాజిక కార్యకర్త నరేష్ దండు అన్నారు. "గ్రామీణ ప్రాంతాలు మరియు మారుమూల పల్లెల్లో ఈ సమస్య మరింతగా కనిపిస్తోంది. పుకార్లు పుట్టించటం లో మన దేశం నెం.1 స్థానంలో ఉందని ఆరోపణలు వస్తున్నాయి." అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం కన్నా పుకార్లతో సమాజాన్ని కలవరపెట్టడం ఆందోళనకరమని నరేష్ దండు పేర్కొన్నారు. "గతంలో అంటరానితనం, అస్పృశ్యత, అంటువ్యాధుల గురించి బాధపడేవారు. ఇప్పుడు సమాజంలో అతి భయంకరమైన, అత్యంత ప్రమాధకరమైన అంశం పుకార్లు అవుతోందని పరిశీలన ఉంది" అని అన్నారు. 'ఒక అమ్మాయి ఒక అబ్బాయితో, ఒక మహిళ ఒక పురుషునితో ఏ పరిస్థితిలోనైనా మాట్లాడటం, కలవడం వంటివి సహజమేననుకుంటే, ఈ రోజుల్లో వాటిని అనుమానాస్పదం చేసి పుకార్లు సృష్టించడం పెద్ద సమస్యగా మారింది. వారి మధ్య ఉన్న రిలేషన్ గురించి తెలియకపోయినా, అనుమానం సృష్టించి, లేనిపోని అన్ని అంటకట్టి అవమానపర్చడం జరుగుతోంది" అని తెలిపారు. "పుకార్లు సృష్టించడం వల్ల సాధారణ ప్రజలు మరియు సెలబ్రిటీల వరకు అందరూ సమానంగా బాధితులు అవుతున్నారు. పుకార్లు అనవసరమైన మానసిక ఒత్తిడికి, మనోవేధనకు గురి చేస్తాయి. ఉత్తర భారతం పోల్చుకుంటే దక్షిణ భారతం లో మరింతగా పుకార్లు పుట్టించేవారి సంఖ్య ఎక్కువగా ఉంది" అని నరేష్ దండు పేర్కొన్నారు. ఈ సమస్యను సమాజం మెచ్యురిటీతో ఎదుర్కొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని నరేష్ దండు పేర్కొన్నారు. "పుకార్లు సృష్టించడం సామాజిక సమస్య మాత్రమే కాకుండా, మానసిక రోగం మరియు అంటు రోగంగా కూడా చూడవచ్చు" అని అన్నారు. 'పుకార్ల కారణంగా బాధితులు అనేకం, ఎంత చదువుకున్నప్పటికీ, ఎలాంటి పరిజ్ఞానం ఉన్నప్పటికీ ఈ సమస్యను ఎదుర్కొనాల్సి వస్తోంది. పుకార్లతో సమాజం ఆరోగ్యకరంగా ఉండలేకపోతోంది. సమాజంలో ఈ సమస్యను తట్టుకుని ముందుకు సాగడానికి మెచ్యురిటీతో వ్యవహరించాలి. పుకార్లు సృష్టించడం అనవసరం అని, అవి సమాజానికి హానికరమని తెలుసుకోవాలి" అని నరేష్ దండు తెలియజేశారు.

# హలో బీసీ చలో వరంగల్ రాజకీయ యుద్ధ బేరి సభ విజయవంతం

**- చేసిన బీసీ సోదర సోదరీ మణులందరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు**

**-తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 02 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రశ్నించే గొంతుక బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్టానికి కాబోయే ముఖ్యమంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో వరంగల్ జిల్లా హన్మకొండ ఆర్ట్స్ సైన్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన హలో బీసీ చలో వరంగల్ రాజకీయ యుద్ధ బేరి సభకు లక్షలాదిగా తరలివచ్చి తీన్మార్ మల్లన్నను ఆశీర్వదించి సభను విజయవంతం చేసిన బీసీ సోదర సోదరీ మణులందరికి పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్ పత్రికల వారికి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి..



**పరకాల 2 ఫిబ్రవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పరకాల మండలం వెల్లంపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు పెండ్యాల రవీందర్ తండ్రి పెండ్యాల సమ్మయ్య కొద్దిరోజుల క్రితం మృతిచెందడం జరిగింది. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం రోజున సమ్మయ్య నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా ఇటీవలే మృతిచెందిన వడ్ల మల్లయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరార్శించారు. ఆయన వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.